45

విషయము నెం. 180

విషయము:- సి.ఇ. - ఉడా - హిందుస్తాన్ జింక్ లిమిటెడ్ నుండి పాత గాజువాక వరకు రోడ్డు విస్తరణ - పాలనాపరమైన మంజూరు - బోర్డు వారి ఆమోదము గురించి.

ooo

విశాఖ నగరాభివృద్ధి సంస్థ వారు మరియు విశాఖ నగరపాలక సంస్థ వారు కలిసి సంయుక్తముగా రోడ్డు విస్తరణ కార్యక్రమము సింధియా జంక్షను నుండి పాత గాజువాక వరకు '' సుమారు 198.11 లక్షల అంచనా విలువతో చేపట్టుటకై నిర్ణయించినారు.

తదనుగుణముగా కార్పొరేషను వారు సింధియా జంక్షను నుండి హిందూస్తాన్ జింక్ లిమిటెడ్ వరకు 98.94 లక్షల విలువ కలిగిన పనులను 4450 మీటర్ల పొడవు రోడ్డు, మరియు ఉడా వారు హిందూస్థాన్ జింక్ నుండి పాత గాజువాక వరకు సుమారు 99.17 లక్షల విలువ పనులను 4450 మీ. నుండి 7200 మీటర్ల వరకు దశదశలుగా చేయుటకు నిర్ణయించినారు.

నగరాభివృద్ధి సంస్థ, ఉపాధ్యక్షులవారు మొదటి విడతగా 30.14 లక్షల రూపాయల విలువగల మురుగునీటి కాల్వల నిర్మాణానికి ది.5-8-92న పాలనాపరమైన మంజూరు చేసినారు. ఉపాధ్యక్షుల వారి పై నిర్ణయాన్ని ఉడా బోర్డు వారి ముందుంచి రాటిఫికేషను కోరడమైనది.

విషయము నెం. 180 ఆమోదించి ఖరారు చేయడమైనది.